క్లుప్తంగా

భారీ వినాయక విగ్రహాలను తరలించేందుకు ఏర్పాట్లు



రామారెడ్డి (ఎల్లారెడ్డి) : నవరాత్రులు పూజలందుకున్న వినాయక నిమజ్జనానికి మండల కేంద్రం రామారెడ్డిలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇరిగేషన్, విద్యుత్ అధికారుల సహకారంతో అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసి గణేశ్ నిమజ్జనంను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని రామారెడ్డి ఎస్సై నరేష్ అదివారం తెలిపారు. మండల కేంద్రం రామారెడ్డిలో అదివారం రాత్రి ప్రారంభమైన గణేశ్ నిమజ్జన శోభాయాత్ర మంగళవారం రాత్రి వరకు కొనసాతుంది. రామారెడ్డి లోని 90 పైగా వినాయకులను ఏర్పాటు చేయడంతో కనుల విందుగా శోభాయాత్ర కొనసాగింది.

అంబేడ్కర్ యువజన కమిటీ ఎన్నిక



నిజాంసాగర్(జుక్కల్): ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం మహమ్మద్ నగర్ మండల కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు సంఘం ఉమ్మడి మండలాల అధ్యక్షుడు గైని విఠల్ తెలిపారు. మహమ్మద్ నగర్ మండల అధ్యక్షుడిగా బేగరి రాములు(గున్కుల్),అధ్యక్షుడిగా రాములు(తెల్గాపూర్), ప్రధాన కార్యదర్శిగా సంగెం రమేశ్ (సింగితం), ఉపాధ్యక్షులుగా ఎండీ సిరాజ్(మహమ్మద్‌నగర్), కోశాధికారిగా ఎడ్ల సాయిలు తుంకిపల్లి, సహాయకార్యదర్శిగా డి సుభాష్(బూర్గుల్) తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



బీబీపేట : ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జీపీ కార్యదర్శి రమేశ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఫాగింగ్ మిషన్ ద్వారా దోమలకు మందును స్ప్రే చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున చెత్తాచెదారం ఇంటి పరిసరాల్లో ఉంచుకోకూడదన్నారు. కారోబార్ సిద్దరాములు, సిబ్బంది ఉన్నారు.

శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక భజనలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరిమాత ఆశ్రమంలో శనివారం రాత్రి భక్తులు ప్రత్యేక భజనలు చేశారు. అలాగే ఆలయం ప్రాంగణంలోని దత్తాత్రేయ, మార్కండేయ, శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. రెండో శనివారం కావడంతో మండలం నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. అన్నదానం చేశారు.

నిమజ్జన రూట్‌మ్యాప్ పరిశీలన

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణంలో సోమవారం నిర్వహించే వినాయక నిమజ్జనం రూట్ మ్యాప్‌ను విశ్వహిందూ పరిషత్ నాయకులు ఆదివారం పరిశీలించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ, పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, రెవెన్యూ, పర్యవేక్షణ అధికారులకు సూచనలు చేశారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు ఎ నిత్యానందం, నగర అధ్యక్షుడు వడ్ల వెంకటస్వామి, కార్యదర్శి వంగ ప్రసాద్ తదితరులున్నారు.

పెట్రోల్, డీజిల్ లేక ఇబ్బందులు



రాజంపేట : మండల కేంద్రంలోని ఓ పెట్రోల్ బంక్‌లో మూడు రోజులుగా పెట్రోల్, డీజిల్ లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి నుండి రాజంపేట మండలం మీదుగా ఆర్గోండ, కొండాపూర్, గుండారం గ్రామాలకు వెళ్లే వాహనదారులు రాజంపేటలోని పెట్రోల్ పంపులో పెట్రోల్ ఉంటుందని నమ్మకంతో వస్తే తీరా ఇక్కడ నో స్టాక్ బోర్డు కనిపించడంతో వాహనదారులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. వెంటనే బంక్ యజమానులు పెట్రో ఉత్పత్తులను తెప్పించాలని కోరుతున్నారు.



లింగంపేటలోని సురాయిపల్లిలో శోభాయాత్ర



తాడ్వాయి మండలంలోని కరడ్‌పల్లిలో..



భిక్కనూరులో చైతన్య విద్యానికేతన్ ఆధ్వర్యంలో..

ఘనంగా నిమజ్జనయాత్ర

- జిల్లావ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ప్రారంభమైన గణేశ్ శోభాయాత్ర
- ఏర్పాట్లు చేసిన అధికారులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని బ్రహ్మాజీవాడి, కృష్ణాజీవాడి, కరడ్‌పల్లి, కన్‌కల్, దేమికలాన్, బ్రాహ్మణపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం గణేశ్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గణపతి విగ్రహల నిమజ్జనాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో చైతన్య విద్యానికేతన్‌లో ప్రతిష్ఠించిన మట్టి విగ్రహాన్ని మారుతి కారులో పెట్టి విద్యార్థినులు భజన చేస్తూ వెళ్లి శాఖరికుంటలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని సురాయిపల్లి గ్రామంలో ఆదివారం వినాయక శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఒకే వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అందరూ కలిసి నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. నృత్యాలు చేశారు. గ్రామ శివారులోని చెరువులో నిమజ్జనం చేశారు.

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలంలోని దేవునిపల్లి, లింగాపూర్, గర్గుల్, క్యాసంపల్లి, ఉగ్రవాయి, రాఘవపూర్, సరంపల్లి, పాతరాంజపేట తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి ప్రారంభమైన శోభాయాత్ర ఆదివారం రాత్రి వరకు కొనసాగించి గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలలో గణపతి విగ్రహాల ఆదివారం శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో వినాయక నిమజ్జనం నిర్వహించారు.

కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని కాకతీయనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ గణేశ్ మండలి నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాన్ని ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రారంభించారు. చిన్నారులు, మహిళలతో కలిసి నాసిక్ డోల్ చప్పుళ్ల మధ్య స్టెప్పులేశారు. వినాయక విగ్రహ ఊరేగింపు ట్రాక్టర్‌ను స్వయంగా చైర్‌పర్సన్ కొద్ది దూరం నడిపారు. నిర్వాహకులు భూపతి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, లింగం, గణేశ్ తదితరులున్నారు.

గాంధారి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలో వినాయ నవరాత్రుల ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. నిర్వాహకులు వినాయక విగ్రహాలను శోభాయాత్రకు సిద్ధం చేస్తున్నారు. ఆదివారం రాత్రి విగ్రహాల శోభాయాత్ర ప్రారంభమై సోమవారం రోజంతా కొనసాగుతుంది. ఎస్సై ఆంజనేయులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.



దేవునిపల్లిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



దేవునిపల్లిలో శోభాయాత్రలో యువకుల నృత్యాలు



టేక్రియాల్ చెరువులో గణనాథ విగ్రహాల నిమజ్జనం



రాఘవపూర్‌లో నిమజ్జన యాత్రలో చిన్నారులు



నస్రుల్లాబాద్‌లో..



గాంధారిలో శోభాయాత్రకు తరలుతున్న విగ్రహాలు



శోభాయాత్రలో భాగంగా ట్రాక్టర్ నడుపుతున్న బల్దియా చైర్‌పర్సన్ ఇందుప్రియ

గణనాథుల వద్ద భక్తితో పూజలు



తాడ్వాయిలో వార్‌గాయ్స్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద పూజలు



కల్కినగర్‌లో వినాయక విగ్రహం వద్ద కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు



నర్వలో వినాయక మండపం వద్ద అన్నదానం



లింగంపేటలో పద్మశాలి సంఘంలో పూజలు

బీబీపేట: మండల కేంద్రంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుని వద్ద ఆదివారం వాసవి క్లబ్ మహిళలు 33 రకాల మంగళహారతులతో గణనాథుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం వినాయక మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి మండపాల వద్ద భజన కళాకారులు భక్తి పాటలు ఆలపిస్తూ భజనలు చేస్తున్నారు.

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని కల్కినగర్ పీస్ ఫెడరేషన్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి వద్ద ఆదివారం కుంకుమ పూజలు నిర్వహించారు. కూరపాటి శ్రీలత– నరసింహం దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు పోతరాజు వెంకటేశ్ పెరిక ఉన్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో బీసీ కాలనీ వినయక మండపం వద్ద ఆదివారం మండలి సభ్యులు అన్నదానం నిర్వహించారు. మాజీ ఉప సర్పంచ్ చింతల సంతోష్ కుమార్ అన్నదానం చేశారు.

మాచారెడ్డి : పాల్వంచ మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామస్తులు ఉన్నారు.

మద్నూర్(జుక్కల్) : మండల కేంద్రంలోని శ్రీ శేత్‌కారి గణేశ్ మండలి వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యువత దాండియా, చిన్నారులు నృత్యాలు చేశారు. జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ మద్నూర్‌లోని పలు గణేశ్ మండపాలను దర్శించుకున్నారు.

కామారెడ్డి టౌన్ : యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తనయుడు మహమ్మద్ ఇలియాజ్ ఆదివారం జిల్లా కేందంలోని వినాయక మండపాలను సందర్శించారు. డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, చైర్‌పర్సన్ ఇందుప్రియ, నాయకులు సందీప్ తదితరులున్నారు.



బీబీపేటలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమార్చన



పాల్వంచలో అన్నదానం



మద్నూర్‌లో శేతకరి గణేశ్ మండపం వద్ద పూజలు



సిరిసిల్లారోడ్‌లోని మండపంలో ఇలియాజ్‌కు సన్మానం

వీడీసీ స్థలంపై బీజేపీ మౌనమేల..?

భిక్కనూరు : మండల కేంద్రంలో రూ. 3 కోట్ల విలువచేసే వీడీసీ స్థలం కబ్జాకు గురైన అంశంపై బీజేపీ నాయకులు ఇప్పటివరకు స్పందించకపోవడం శోచనీయమని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు అందే దయాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అంబల్ల మల్లేశం అన్నారు. ఆదివారం భిక్కనూరులో మాట్లాడుతూ కాంగ్రెస్ బీఆర్‌ఎస్ నాయకులు ఈ స్థలంపై ఇప్పటికే నిరసన తెలిపినప్పటికీ బీజేపీ నేతలు ఏ మాత్రం స్పందంచకపోవడం అఖిలపక్షం సమావేశానికి హాజరుకాకపోవడం ఆ పార్టీ నేతలపై ప్రజలకు అనుమానాలు కలుగుతున్నాయన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్ భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అయినప్పటికి ఆయన ఇప్పటి వరకు ఈ స్థలం గురించి మాట్లాడకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ స్థలంపై తన వైఖరిని తెలియజేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో స్థలాన్ని కబ్జా నుంచి కాపాడుతామన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షులు దయాకర్‌రెడ్డి, మల్లేశం

కాలిఫోర్నియాలో ఎమ్మెల్యే ప్రసంగం



బిచ్కుంద(జుక్కల్) : అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో బర్కలీలో 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించిన యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా అంతర్జాతీయ ఇన్నోవేషన్ ఫోరం కార్యక్రమంలో వైద్యం, ఆరోగ్యం, ఆస్పత్రి రంగాల్లో రాబోయే విప్లవాత్మక మార్పులపై వక్తగా రావాలని ఆహ్వానించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ముఖ్యతిథిగా అమెరికా వెళ్లి అంతర్జాతీయ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలోఅంతర్జాతీయ వివిధ రంగాల వ్యాపారవేత్తలు, వైద్యులు ప్రముఖులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి



తాడ్వాయిలోని పల్లెగడ్డ తండాలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు



లింగంపేటలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని పల్లెగడ్డా తండాలో శనివారం కాంగ్రెస్ నాయకులు సమావేశంలో మాట్లాడారు. పార్టీని బలోపేతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్, బాలయ్య ఉన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

లింగంపేట(ఎల్లారెడ్డి) : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన లింగంపేట మండలం ఎక్కపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దీన్, సత్యం, లక్ష్మణ్‌గౌడ్, ఎల్లమయ్య తదితరులున్నారు.

బీజేపీలో చేరికలు



కామారెడ్డి టౌన్ : పట్టణంలోని 22వ వార్డుకు చెందిన యువకులు, మైనారిటీలు ఆదివారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. జిల్లా పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఆకుల భరత్, నాయకులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు పరామర్శ

మద్నూర్(జుక్కల్) : మద్నూర్ మాజీ సర్పంచ్ వేద్ ప్రకాశ్ పటేల్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆదివారం జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ పరామర్శించారు. మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ ఇంటికి బీబీ పాటిల్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సలాబత్‌పూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ అనిల్ పటేల్, బీజేపీ మండల అధ్యక్షుడు తుకారం, బీజేపీ నాయకులు యాదవ్‌రావ్, కృష్ణపటేల్, సంతోష్ తదితరులున్నారు.

నేడు నటేశ్వర శర్మ సంస్మరణ సభ

కామారెడ్డి అర్బన్ : మల్లినాథ సూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16న సోమవారం ఉదయం 10 గంటలకు స్థానిక వశిష్ఠ డిగ్రీకళాశాలలో దివంగత డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మ సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు మార బాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పబ్బ విజయశ్రీ తెలిపారు.

అదుపుతప్పితే చెరువులోకే..



పటేల్ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న చెరువు

- ప్రమాదకరంగా పటేల్ చెరువు రోడ్డు
- రక్షణ కంచె లేక ప్రమాదాలకు అవకాశం

రామారెడ్డి (ఎల్లారెడ్డి) : భారీ వర్షాలకు చెరువులు నిండుకుండలా నిండాయి. చెరువుకట్టలపై నుంచి ప్రయాణాలు కొనసాగించాలంటే వాహనదారులు భయపడుతున్న నేపథ్యంలో రామారెడ్డి పటేల్ చెరువు కట్టపై బీటీ రోడ్డు నుంచి రాకపోకలు ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు మీదుగా రామారెడ్డి నుంచి ఎన్‌హెచ్–44 సదాశివనగర్‌కు ప్రయాణాలు రాత్రి పగలు కొనసాగుతున్నాయి. గతంలో చెరువు కట్టపై బీటీరోడ్డు గుంతలమయంగా ఉండేది. దీంతో సహజంగానే వాహనదారులు నెమ్మదిగా ప్రయాణాలు కొనసాగించేవారు. కొత్తగా బీటీ రోడ్డు వేయడంతో కట్టపై నుంచి వెళ్లే వాహనాల వేగం పెరిగింది. రక్షణ కంచే లేకపోవడంతో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ఇటు చెరువు అటు పంట పొలాల్లోకి వాహనాలు దూసుకెళ్తున్నాయి. కొత్తగా రోడ్డు వేసిన తర్వాత గతంలో రాత్రిపూట ఓ కారు స్పీడ్‌గా వచ్చి నేరుగా చెరువులోకి దూసుకెళ్లిన ఘటన జరిగింది. అయితే కారులో ఉన్నవారు వెంటనే స్పందించి, అరుపులు, కేకలు వేయడంతో అక్కడే ఉన్న రైతులు వచ్చి కాపాడారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఆర్‌ఎన్‌బీ అధికారులు స్పందించి రోడ్డుకు రెండు వైపుల రక్షణ గోడలను ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కార్యాలయం ప్రారంభం

కామారెడ్డి రూరల్ : రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఉమెన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ ప్రొటెక్షన్ కమిటీ తెలంగాణ అనుబంధ కార్యాలయాన్ని ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లో ప్రారంభించారు. సాందీపని జూనియర్ కాలేజ్ పక్కన శ్రీ కృష్ణ ధ్యాన మందిర్ సమీపంలో ఆదివారం హ్యూమన్ రైట్స్ కామారెడ్డి జిల్లా మహిళా కోఆర్డినేటర్ దొమ్మాటి లలిత తల్లిదండ్రులు యాదమ్మ నర్సయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉమెన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్ హుల్ల, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ముధాం శంకర్, జిల్లా జనరల్ సెక్రెటరీ సుభాష్ తదితరులున్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జిల్లా మహిళా కోఆర్డినేటర్ దొమ్మాటి లలిత

సంక్షిప్తం

హమాలీ సంఘం అధ్యక్షుడి మృతి



మాసుల చిన్న సాయిలు (ఫైల్)

భిక్కనూరు : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ హమాలీ అధ్యక్షుడు మాసుల చిన్నసాయిలు (58) ఆదివారం మృతి చెందాడు. ఆయన కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు భార్య ఉన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో ఇంజినీర్లకు సన్మానం



కామారెడ్డి అర్బన్ : మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తిగా పనిచేస్తున్న ఇంజినీర్లు దేశ నిర్మాతలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కావేటి శ్యాంగోపాల్‌రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వివిధ శాఖలకు చెందిన ఇంజినీర్లను స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో సన్మానించారు. ఇంజినీర్లు చిగుళ్లపల్లి శ్రీనివాస్, కే.జ్యోతి, చిలుక శ్రీనివాస్, వి.ప్రదీప్‌కుమార్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ప్రవీణ్, ధర్మరాజు, ఎం రాజన్న, రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన రెడ్డీలు



భిక్కనూరు : కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి భిక్కనూరు మండల కేంద్రం నుంచి రెడ్డి కులస్తులు ఆదివారం భారీగా తరలివెళ్లారు. రెడ్డీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.

మహిళకు కుట్టు మిషన్ అందజేత



బాన్సువాడ : లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ఆధ్వర్యంలో ఆదివారం బీర్కూర్ గ్రామానికి చెందిన సింగని స్వప్న అనే మహిళకు కుట్టు మిషన్ను అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల గాలయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు సంతోష్, రషీద్, మన్నేం కిషోర్ తదితరులున్నారు.

మైనారిటీల రక్తదానం

కామారెడ్డి అర్బన్ : మిలాద్ ఉన్ నబీ సందర్భంగా కామారెడ్డి మర్కజి మిలాద్ కమిటీ, మదీనా మసీద్ ఆధ్వర్యంలో కామారెడ్డి రక్తదాతల సమూహం ఆదివారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 74 మంది మైనారిటీ యువకులు రక్తదానం చేశారు. నాలుగేళ్లుగా మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ముస్లింలు రక్తదానం చేయడం అభినందనీయమని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు రక్తదాతల సమూహం, రెడ్ క్రాస్ సొసైటీ, ఐవీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ డివిజన్ కార్యదర్శి జమీల్ హైమద్, మిలాద్ కమిటీ అధ్యక్షుడు ఖదీర్ తదితరులున్నారు.